ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 30.10.2025 సమయం : 1310 గంటలు

ముఖ్యాంశాలు

1. మొంథా తుఫాను కారణంగా తెలంగాణాలోని పలు జిల్లాల్లో జనజీవనం అస్తవ్యస్థమైంది. రెండో రోజు కూడా జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది.

2. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

3. ఈరోజు కూడా రాష్ట్రంలోని 8 జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం రెడ్ అలర్ట్ జారీ చేసింది. డజనుకు పైగా జిల్లాలకు వరద హెచ్చరిక జారీ చేసింది.

4. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ల ఏర్పాటుకు హైదరాబాద్ రాజధానిగా నిలుస్తోందని మెక్ డోనాల్డ్స్ జిసిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.

**మొంథా తుఫాను**

మొంథా తుఫాను ప్రభావంతో రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. ఈరోజు కూడా పలు జిల్లాల్లో వర్షం కురుస్తుండటంతో ప్రజలు నానా ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. ముంపు ప్రాంతాల్లో

విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు, వంతెనలు, రోడ్లపై వరద నీరు చేరడంతో రాకపోకలు నిలిచిపోయాయి. పలు ఆర్టీసీ బస్ స్టాండ్ లలో బస్సులు నిలిచిపోయాయి. కోతకు వచ్చిన సమయంలో పలు పంటలు నేల కొరిగాయి. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది. కొన్ని చోట్ల ధాన్యం వరద నీటిలో కొట్టుకుపోయింది. స్థానిక అధికార యంత్రాంగాలు ప్రజలను ఈ వరద బారి నుంచి అన్ని విధాలుగా ఆదుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ , ఖమ్మం, కరీంనగర్, మెదక్ , నల్గొండ, అదిలాబాద్ సహా పలు జిల్లాలు పెద్ద ఎత్తున మోంథా తుఫానుకు ప్రభావం అయ్యాయి. పలు జిల్లాల్లో వరద బాధితుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లు కేటాయించారు. అంతేకాకుండా కొన్ని ప్రాంతాల్లో సహాయ , పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి బాధితులకు ఆశ్రయం కల్పిస్తున్నారు.

ఎస్.డి.పి, డెస్క్

**యాడ్ మొంథా**

మరోవైపు, వరదల్లో చిక్కుకున్న ప్రజలను రక్షించడానికి , వారికి సహాయం చేయడానికి NDRF, అలాగే, SDRF బృందాలను మోహరించారు. మొంథా తుపాను ప్రభావంతో భారీ వర్షాల కారణంగా తెలంగాణలోని ఆరు జిల్లాల్లో ఈరోజు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించారు. పలు జిల్లాల్లో నిర్వహించే గ్రీవెన్స్ డేను తాత్కాలికంగా రద్దు చేశారు.

ఎంఎస్ఎల్, డెస్క్

**ముఖ్యమంత్రి సమీక్ష**

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా జిల్లాల కలెక్టర్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. పౌర సరఫరాల విభాగం, కలెక్టర్లకు ఈ విషయంలో అవసరమైన సూచనలు చేయాలన్నారు. రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావంపై సమీక్ష నిర్వహించిన సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ధాన్యం సేకరణకే అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి కొనుగోలు కేంద్రానికి మండల

స్థాయి అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించాలని సూచించారు. ఈ సమయంలో ప్రతి ఒక్కరు క్షేత్ర స్థాయిలోనే ఉండాలని జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ సంయుక్తంగా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసుకోవాలని రేవంత్ రెడ్డి అన్నారు.

పిఎన్

**వాతావరణం**

మొంథా తుపాను ప్రభావంతో ఈరోజు కూడా వరంగల్, యాదాద్రి భువనగిరి, సిద్దిపేట, రాజన్న సిరిసిల్లతో సహా 8 జిల్లాల్లో అక్కడక్కడా అతి భారీ నుండి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ విభాగం తెలి పింది. ఆయా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈరోజు డజనుకు పైగా జిల్లాలకు వరద హెచ్చరిక జారీ చేసింది.

పిఎన్

**వరంగల్ - వర్షాలు**

వరంగల్, హన్మకొండ జిల్లాల వ్యాప్తంగా  అత్యంత భారీ వర్షాల కారణంగా 115 కాలనీలు నీట మునిగాయి.  ప్రస్తుతం వరంగల్, హనుమకొండ జిల్లాలు జల దిగ్బంధంలో చిక్కుకున్నాయి. అధికార యంత్రాంగం రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టింది.     మా వరంగల్ ప్రతినిధి వీణావాణి అందిస్తున్న మరిన్ని వివరాలు...

(వాయిస్ కాస్ట్ – వీణావాణి)

పీటీసీ, వరంగల్

**కొండా**

మరోవైపు వరంగల్, హన్మకొండ జిల్లాల్లో మోంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కొండా సురేఖ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు.   వరద ముంపు ప్రాంతాలలో , క్షేత్రస్థాయిలో పర్యటించి,    బాధితులను పరామర్శించి ఆదుకుంటామని వారికి భరోసా    ఇచ్చారు. బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించడానికి అధికారులను అప్రమత్తం చేస్తున్నారు.

పీటీసీ, వరంగల్

**ఎల్లంపల్లి**

తుపాను ప్రభావంతో కురుస్తోన్న భారీ వర్షాలతో శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్, కడెం ప్రాజెక్టు నుండి వరద నీరు వస్తుండటంతో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ 23 గేట్లు ఎత్తి దిగువ ప్రాంతానికి నీటిని వదులుతున్నట్లు ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి. రవీంద్ర చారీ ఒక ప్రకటనలో తెలిపారు. నది ప్రవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

పీటీసీ, మంచిర్యాల

**పొన్నం**

పది సంవత్సరాలుగా జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో అభి వృద్ధి జరగలేదని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గంలోని యూసుఫ్ గూడ డివిజన్ లో మంత్రులు ఈ ఉదయం ఉప ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం తమ ముఖ్యమంత్రి, మంత్రులు అందరం కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అండగా ఉంటామని వారు చెప్పారు.

పీఎస్

**మెక్ డొనాల్డ్స్**

గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ లు - జీసీసీల ఏర్పాటుకు హైదరాబాద్ రాజధానిగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో లక్షా 56 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన మెక్ డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీసును ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధ ర్ బా బుతో కలిసి భట్టి విక్రమార్క నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన... మినార్లు, సరస్సులతో ఉన్న చారిత్రక నగరం నుంచి డేటా , డిజైన్ వంటి వాటికి గ్లోబల్ హబ్ గా హైదరాబాద్ ఎదిగిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. రైజింగ్ తెలంగాణ లక్ష్య సాధనకు తమ ప్రభుత్వం అంతర్జాతీయ సంస్థలతో కలిసి పని చేయడానికి ప్రాధాన్యమిస్తున్నదని అన్నారు.

పీఎన్

**ర్యాలీ**

ప్రజారక్షణ కోసం పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని నల్లగొండ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శరత్ చంద్ర పవార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నల్లగొండలో నిర్వహించిన సైకిల్ ర్యాలీని ఎస్పీ ప్రారంభించారు.

పీటీసీ, నల్గొండ

**సీసీఐ**

రైతులు తాము కష్టపడి పండించిన పత్తిని సిసిఐ కేంద్రాలలోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ కుమ్మం శ్రీనివాస్ రెడ్డి కోరారు. మునుగోడులో సీసీఐ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ...

(బైట్... కుంభం శ్రీనివాస్ రెడ్డి జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ నల్గొండ)

పీటీసీ, నల్గొండ

**దీన్ దయాళ్**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ వికాస్ యోజన పథకం జగిత్యాల జిల్లాలో పూర్తిస్థాయిలో అమలవుతోంది. పథకం అమలుపై మేనేజర్ ఏం డి యాసిన్ ఆకాశ వాణి తో మాట్లాడుతూ...

(బైట్ – యాసీన్)

పీటీసీ, జగిత్యాల

**క్రికెట్**

ఐసిసి మహిళల వన్డే ప్రపంచ కప్ లో భాగంగా ఈరోజు నవీముంబైలోని డాక్టర్ డిపై పాటిల్ స్పోర్ట్స్ అకాడమీలో జరిగే రెండో సెమీ ఫైనల్లో భారత్ , ఆస్ట్రేలియాతో తలపడుతుంది.

మధ్యాహ్నం 3 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుంచి ఆట ముగిసేంత వరకు ఇంగ్లీష్ , హిందీ భాషల్లో ఈ మ్యాచ్ పై ప్రత్యక్ష వ్యాఖ్యానాన్ని ఆకాశవాణి ప్రసారం చేస్తుంది.

ఎన్ఎస్డీ

**పొదుపు**

ఈరోజు ప్రపంచ పొదుపు దినోత్సవం. ఆర్థిక అక్షరాస్యతను ఇది ప్రోత్సహిస్తుంది. ప్రజలలో పొదుపు ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1924లో వరల్డ్ సేవింగ్స్ అండ్ రిటైల్ బ్యాంకింగ్ ఇన్‌స్టిట్యూట్ ( WSBI) దీనిని ప్రారంభించింది. పొదుపు అలవాట్లను ప్రోత్సహించడానికి, ఆర్థిక భద్రతను పెంచడానికి ఈరోజు ఉద్దేశించబడింది.

డెస్క్

**గ్యాస్**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్ పి జీ గ్యాస్ వినియోగదారులు బయోమెట్రిక్ , ఆధార్ నమోదు చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు కోరారు. ఎల్ పి జీ మార్కెటింగ్ మొబైల్ యాప్ ద్వారా గానీ , ఎల్ పి జీ డెలివరీ బాయ్ వద్ద గానీ , సిలిండర్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్ వద్ద గానీ నమోదు చేసుకోవాలన్నారు.

పీటీసీ, సిరిసిల్ల